



# వ్యాపారి

కావేరి-సావేరి

చుక్కమ్మ తన తండ్రి శవం మీద పడి గొల్లున ఏడ్వసాగింది.

నర్సిగాడు ఆ శవాన్ని చూసి ఫక్కున నవ్వ సాగాడు.

గంగులుకు కూడా భోరున ఏడ్వాలనే వుంది చుక్కమ్మకోసం కానీ ఏడుపు వస్తేగదా! ఒకవేళ తను ఏడ్వడం మొదలు పెడితే తాను తాగినట్టు చుక్కమ్మకు తెలిసిపోతుంది. తెలిస్తే దాని నోటికిహద్దు పద్దూ వుండదు. అదీకాక తన మావ సచ్చిపోతే తనెందుకు ఏడవాలి! చచ్చినవాడు తన తండ్రి కాబట్టి చుక్కమ్మ ఏడుస్తుంది. తప్పక ఏడవాలి గూడా! మరి ఆ సచ్చినోడు తనకేంగాడు విశంగా! ఆడి కూతురిని కట్టుకున్నంత మాత్రాన ఆడు చస్తే తనేడవాలా? ఎవరేన మంచోడు చస్తే ఏడుపువస్తుందని ఆ పంతులుగోరు అంటుంటారు మరి ఆ సచ్చినోడు మంచోడు కాదే! ఆడు మంచోడయితే పేదోళ్ళందరు ఎందుకు తన్ని తగిలేశారు. ఆళ్ళందరికి దూరంగా వూరి చివర ఈ పాకలో ఎందుకుండాల్సి వచ్చింది? కనీసం కొమ్ము ఎత్తటానికయినా ఒక్కడు రాడు. ఆళ్ళందరితో యిరోధం తెచ్చుకున్న వోడు మంచోడవుతాడా? పోనీలే, ఆడి పాపాలన్నీ ఆడ్నే తిన్నాయి అందుకే అర్ధంతరం సావు సచ్చాడు. ఆడి సావు చూసి ఈ చుక్కమ్మ సచ్చేటట్టుగా వుంది."

"ఐలే సుక్కా! వూరుకోవే! ఏడిస్తే మీ అయ్య వొస్తాడేటి. పొద్దుగూకుతూ వుంది. లేచిపొయ్యిలో అగ్గెయ్యి. కడుపులో కాకులు అరుస్తున్నాయి." అన్నాడు తాగిన మైకంలో తడబడుతూ.

శవం మీదనుండి చుక్కమ్మ తలెత్తి చూసింది వాడ్ని. "అయ్యబోయి నేనేడుస్తా వుంటే ఆకలని నవ్వేడుస్తున్నావా! సిగ్గులేద్రటా" అంది కోపంతో. ఏడ్చిఏడ్చి దానికళ్ళు ఎర్రబడ్డాయి. కోపంవచ్చి అవి చింతనిప్పు లయ్యాయి.

ఆ వేడికి తట్టుకోలేకపోయాడు గంగులు. "ఈడి సావు నా సావు కొచ్చిందే ఇయ్యాల కూడుండదుగామాల." గొణుక్కున్నాడు మెల్లిగా.

నర్సిగాడు ఇదేం పట్టనట్టు ఏదో చూసాడు ఇంతమీన కూచుని వాడికి కష్టాలలో వున్న వాళ్ళంటే అసహ్యం, విసుగు.

చుక్కమ్మ ఏడ్చి ఏడ్చి శవంమీద పడి పోయింది. అది సొమ్మసిల్లిపోయిందో లేక అలిసి పోయి నేద తీర్చుకుంటోందో గంగులుకు తెలీ లేదు.

"సుక్కా లేయ్!" అన్నాడు మళ్ళీ. చుక్కమ్మలో చలనం లేదు. గంగులు గుండె ఝల్లుమంది. "ఇదికూడా శవంమీద పడి సచ్చిందా ఏం?" అది సస్తే తన గతేంగాను! తనకు దిక్కెవరు? తిండెవరు పెడతారు? అలిటికన్న ముఖ్యం సారాకెవరు డబ్బులు యిత్తారు!" అనుకున్నాడు.

## వ్యాపారి

"సుక్కో! ఏందలా ఏడిపోయావు లే." అంటూ దాన్ని చేత్తో కదిపాడు.

చుక్కమ్మ తలెత్తి వాడ్ని చూసింది. "ఏందిరా" అంది.

"దాహంగా వుందే." అన్నాడు పెదాలు ఎండిన నాలుకతో తడుపుకుంటూ.

తోకతొక్కిన తాచులా లేచింది. "ఎదవ సచ్చినోడా! ఇంతవరకు తాగింది చాల్లేదా! సచ్చిన అయ్యను కాటికి పంపటానికి పైసాలేక పస్తుంటె తాగ తందనాలాట్టానికి డబ్బులు కావాల్రా" అంది కోపంగా.

గంగులు మొహం ముడుచుకున్నాడు. గుండెలు గుబగుబలాడాయి తను దొరికిపోయినందుకు "కోపం వద్దే సుక్కా. అదిలేందే బతకలేనే!"

"బతక్కపోతే సావు ఇద్దరిని ఒక్కసారే మోసుకెలతాను. బతికుండి ఎవర్ని వుద్దరించాల."

"సచ్చి మీ అయ్యా ఎవర్ని వుద్దరించాడే?" అని అందామనుకున్నాడు.

మళ్ళీ చుక్కమ్మే అంది. "ఎల్లి పేటోళ్ళందర్ని కూడేసుకురా. అయ్యని కాటికి పంపాలి."

"నే నెల్లను." అన్నాడు.

"ఏటయింది ఎల్లకపోటానికి."

"నేనెల్లి పిలిస్తే ఒక్కడూ రాడు."

"ఎవరో ఒకరి కాల్లు పట్టుకో. ఎవరైన రాకపోరు."

"నాకేం పని అల్ల కాళ్ళట్టుకోటానికి. కావాలంటె నువ్వెల్లు సచ్చింది మీ అయ్యగాని మా అయ్యకాదు."

"తూ నీ మొహం మండా!" చీదరించుకుంది.

బంతిమీన విరాగిలా కూచున్న నర్సిగాడు శవాన్నిచూసి రెండవసారి ఫక్కున నవ్వాడు.

చుక్కమ్మకు ఒళ్ళు మండిపోయింది. "ఎందుకా నవ్వు?" అంది కళ్ళెర్ర చేస్తూ.

"సచ్చిన మీ అయ్యను చూసి" అన్నాడు నవ్వటం ఆపి.

అయితే నీకేం. కొమ్ము నీవు పట్టాలా?"

"నాకే టవసరం. పేటోల్లే పడరు. ఆమాట కొస్తే నీ మొగుడే పట్టడు." అని మళ్ళీ నవ్వసాగాడు గంగులువైపు చూచి. "అందుకే నా మాటని మీ అయ్య శవాన్ని కాకులకి గెద్దలకి ఏసేయ్. అయేనా బాగుపడతాయి" అని నవ్వసాగాడు.

దగ్గరున్న చిన్న మట్టిరాయి వాడిమీదకు విసిరింది చుక్కమ్మ. "అడుక్కునే ఎదవా ఇదా నువు చెప్పేది. నీది నాలుకా తాటిపట్టా!" అంది.

నర్సిగాడు ఒక్క ఉదుటున లేచి నిలుచున్నాడు. "ఇదిగో సుక్కమ్మా! నే నడుక్కునే వోణ్ణయినా ఓదెగి రెవుడు పెయ్యనూ లేదు. ఇంకా నా దగ్గరే సాపేవు. కూలిడబ్బులు రానప్పుడలా రెండుమూడు అప్పిచ్చి ఆదుకున్నాను." అన్నాడు.

ఓయబ్బో ఆదుకున్నాడు మొగోడు." చేతులు తిప్పింది.

దాని మాటలు లెక్కచేయక వాడు నవ్వసాగాడు.

"నర్సిగా! ఏందిరా ఆ నవ్వు. వూరుకో!" అన్నాడు గంగులు విసుగ్గా.

"గంగులు మావా! నువ్వెల్లి పేటోల్లని కేకేసుకొత్తావా లేదా?" అంది చుక్కమ్మ.

నే వెల్లనన్నాను గదటే!" మొండికేశాడు.

"ఎల్లవూ, ఎల్లకపోతే రేపట్నుంచి నీకు కూడు లేదు. మాడిసావు. నీవుసత్తే యివు దేడిసినదేదవను గూడా!" కసిగా అంది.

గంగులు బిక్కమొగం వేశాడు తిండి దొరకదని.

"మావా! ఈ సాయం సెయ్యరా!" బతిమాలింది.

"నే నెల్లనే!"

చుక్కమ్మకు దుఃఖంవచ్చింది. కన్నీళ్ళ నింపుకుంది. "నీకు కనికరం, అభిమానం లేవురా. అంది. తండ్రిపోయాడనే దుఃఖం పోయినందుకు గంగులు కనీసం కనికరం చూపలేదనే కోపం ఆమెలో పేరుకుపోయాయి. "నీ మొగం నాకు సూపించకు. నేనే పేటోల్లని కేకేసుకొత్తా. అళ్ళ కాళ్ళట్టుకుంటాను." అంటూ బయలుదేరి వెళ్ళిపోయింది.

నర్సిగాడు మూడోసారి నవ్వుకున్నాడు ఆ శవాన్నిచూసి.

వాడెందుకు నవ్వుతున్నాడో గంగులుకు అర్థం కాలేదు. శవంవేపు చూశాడు. దిష్టిబొమ్మకు చొక్కా తొడిగినట్టున్నాడు చచ్చినవాడు.

"ఎందుకా నవ్వు?" అన్నాడు గంగులు.

"సచ్చిన నీ మావను చూసి." నవ్వుతూనే అన్నాడు.

"ఏందో! నీనవ్వుకు, దానెప్పుకీ అర్థం తెలేటం లేదు" అన్నాడు గంగులు చీకట్లోకి చూస్తూ. మసక చీకట్లో "నర్సిగా దాహంగా వుందిరా!" అన్నాడు పొద్దుటనుండి తిండి లేకపోవటం వల్ల నీర్సించిపోయాడు.

"మద్దేనం కూడు తినలేదా!"

"కూడెక్కడిది? వొండలేదుగా. దాని ఏవ్వారం సూత్తుంటే రేపట్నుంచి అది కూడెట్టనట్టుగా వుంది. ఎలాగ!" దిగులుగా అన్నాడు.

"అయితే నన్నేం జేయమంటావురా!"

"బాబ్బాబు నువ్వే రచ్చించాలా! ఓ రూపాయి వుంటె ఇవ్వరా! రేపిచ్చేత్తాను" బతిమాలుకున్నాడు.

"ఏడ్చినట్టే వుంది. పాత బాకీ నాలుగు రూపాయలు యియ్యనేలేదు. మల్లీ అప్పా?"

"నీ కాళ్ళట్టుకుంటారా! నోరెండి నాలిక పిడచ కట్టిందిరా. గలాసు లేందే పేనం నిలవదురా."

"ముష్టెత్తుకుని నా కడుపు మాడుసుకు నీ కప్పు పెడుతున్నాను. ఎప్పుడిత్తావో!

"రెండు రోజుల్లో యిత్తారా!"

"రాజయ్య నీ మావకు ముప్పయి రూపాయలివ్వాలగందా ఎల్లడుగు" సలహా యిచ్చాడు.

గంగులు మొహం మెరిసింది. "అడుగుతే యిత్తాడంటావా? అప్పిచ్చింది నీవుగాదు పో అంటాడా" అనుమానంగా అడిగాడు.

"ఆ మాటంటానికి ఆడి కెన్ని గుండెలు! నీ మావ అప్పిత్తే నీ విచ్చినట్టుకాదా! నీ సంపాదన నీ మావ తినలేదా? మీదంత ఒకకుటుంబంగాదా!"

తను వేసిన అగ్గిని రాజెయ్యసాగాడు. కాసేపు ఆలోచించిన తరువాత గంగులుకు నిజమే అనిపించింది.

"నిజమే మరి, ముప్పయి రూపాయలు. ముప్పయి దినాల కట్టాట్టం! ముప్పయి గలాసుల ఆనందం." అనుకున్నాడు. "ఒకవేళ యియ్యకపోతే?"

"నేనప్పుపెడతాలే!" భరోసా యిచ్చాడు నర్సిగాడు.

పెద్దపెద్ద అంగలు వేసుకుంటూ వెళ్ళిపోతున్న గంగుల్ని చూసి నవ్వుకున్నాడు.

* * *

ఊరి చివర పూరి కుక్కల అరుపులు. దూరంగా ఎక్కడో కూలి జనం తగువులాడుకుంటున్న కేకలు. దగ్గరలో కోడి పెట్టలు బెక్కుతున్న చప్పుళ్ళు. గుడిశల్లో దీపాల ఎర్రని వెలుగులు. చుక్కమ్మ గుండెల్లో ఆరని మంటలు... చుక్కమ్మ రాజయ్య కాళ్ళదగ్గర కూచుని ఏడ్వసాగింది.

"ఊరుకోయ్ సుక్కా! ఎంతేడిస్తే మాత్రం సచ్చిన అయ్య వస్తాడా! గుండె రాయి సేసుకోవాల." ఓదార్చసాగాడు రాజయ్య.

"ఒరేయ్ రాజయ్యా! నా బాకీరా! తీర్చు! మావ సచ్చాడని బాకీ మర్చావేమో! అదేం కుదరదు." అంటూ వచ్చాడక్కడికి గంగులు.

"గుడిసె దగ్గరుండక యిలా తగలడ్డావెందుకు?" చుక్కమ్మ గుడ్లెర్ర చేసింది.

"బాకీకోసం. అయినా బతికుండగా పావలా యియ్యని ఆడి శవానికి కావలా కాయటానికి నాకేంపని?"

"బాకీ ఏట్రా గంగులూ! రాజయ్య అడిగాడు.

"అప్పడే! అనుకుంటూనే వున్నా అలా అంటావని, మూన్నెల్లు కితం మా మావ దగ్గర ముప్పయి రూపాయలు తీసికోలేదా!

"నీకు బుద్ధి లేద్రా గంగులూ! అయ్య సచ్చాడని ఆడెడుస్తా వుంటే అప్పు అడగటానికి వచ్చావా? డబ్బు శాశ్వతం గాదురా! మాట పలికే

డబ్బు కావాలా!

రు. 6/-లు పెట్టుబడితో మా (చైను పద్ధతి) స్కీములో సభ్యులుగా చేరి, మీ బంధుమిత్రులను చేర్పించడం ద్వారా ఇంట్లో కూర్చుని ప్రతిరోజూ మనియార్డర్ల ద్వారా రు. 17,476/- లు లాభం పొందండి. వివరములు ఉచితము.

Sree Venkateswara Money Circulation; Govt. Regd. No-210
T. Nagar — MADRAS-17

లోగా మడి మాన్యాలే మన్నై పోతుండాయి మడిసిలో మంచితనపేరా వుండాల్సింది. నోరు బాగుంటే వూరు బాగుంటాది నోరు మంచిది కాకపోతే వూరే కాదు వూర కుక్కలు గూడా వూరుకోవు"

రాజయ్య మాటలకు గంగులు విసుక్కున్నాడు అదేం నాకు తెల్దు. బాకీ యిత్తావా యియ్యవా?"

"మావా! ఏందిరా నీ పట్టుదల. రాజయ్య దగ్గర సొమ్ము ఎక్కడికి పోతుందిరా"

"ఎక్కడికి పోతు దని గాదే. నాకిప్పుడు గావాల. నాకాకలిగా వుంది ఇత్తేనేగాని కదల్ను.

చుక్కమ్మ వాడివైపు అసహనంగా చూసింది. "సచ్చినోడి దగర కూచోమంటే అంత యిదయిపోతావుగాని. ఆడి బాకీ మాత్రం గావాల! రాజయ్యతాతా! ఆడి మాటలకేంగాని నువ్వు రారా! అయ్య శవాన్ని నక్కలు లాక్కెలతాయేమో ఈ సచ్చినోడు యిక్కడ తగలడ్డాడు." అంది రాజయ్యను లేవదీస్తూ.

"నా డబ్బు యియ్యందే కదల్నివ్వను." రాజయ్యను పట్టుకున్నాడు గంగులు.

చుక్కమ్మకు కోపం తారస్థాయి చేరుకుంది. ఇక్కడినుండి కదిల్తావా లేదా?" అంది.

"కదల్ను. బాకీ యిచ్చేవరకు కదల్ను.రాజయ్య యిత్తావా యియ్యవా?

యిస్తానుగానీ యిపుడు గాదు."

"మరెప్పుడు?

"నువ్వు బాగుపడిన్నాడు". తాగుడు మానేసిన్నాడు. సుక్కమ్మను సరిగా సూసినపుడు."

"అయితే యిప్పుడివ్వవన్నమాట. సరే వెళతాను." వెనక్కు తిరిగి వెళ్ళిపోయాడు.

వాడు అంత హఠాత్తుగా వెళ్ళిపోయినందుకు యిద్దరు ఆశ్చర్యపోయారు. "పీడా విరగడయిపోయింది. చూడు రాజయ్య తాతా! ఈడి వరస యిలాగుంది. అయ్య నన్నొదిలి ఎల్లిపోయాడు. నా బతుకేంగాను?" కళ్ళు ఒత్తుకుంది చుక్కమ్మ.

"నీకేం భయంలేదే సుక్కా. పెద్దకాలం గిదిజే ఆడికియం వచ్చింది ఎల్లిపోయాడు. ఇంక గంగులు సంగతంటావా? ఆదెప్పటికయినా మారకపోతాదా?"

"మారడు. ఆ నర్సిగాడి సావాసం వున్నంత కాలం మారడు."

"ఆదెవరు?"

"అడుక్కు తినేవాడొకడున్నాడులే. ఎప్పుడు పూరిమీన పడి ముష్టెత్తుకుంటుంటాడు"

"ఆడికి ఈడికి సావాసం ఎలా కలిసింది."

"ఏమో నాకు తెల్దు. గంగులు మావకు తాగుడు నేర్పింది ఆడే."

"అడుక్కునేవోడు తాగి తందనా లాట్టవా? అన్ని డబ్బులెలా వత్తాయి ఆడికి." ఆశ్చర్యపోయాడు.

"తాగటానికే కాదు. నాకు అప్పుడప్పుడు ఒకటి రెండు రూపాయలు. బియ్యం ఐదులిస్తూ వుంటాడు."

"ఆడి సంగతినే సూత్తాగాని. నువ్వెల్లు. నీకేం



"అంగడికి"
చిత్రం : బి. వి. ఎస్. హనుమంతరావు.
హైదరాబాదు—37

భయంలేదు. తోడుగా పడుకోటానికి మా మునిలి దాన్ని పంపుతాలే. తెల్లారి ఏర్పాట్లనీ చేత్తాలే" అన్నాడు రాజయ్య.

"అలాగేలే రాజయ్యతాతా." అంటూ బయల్దేరింది చుక్కమ్మ.

చుక్కమ్మ గుడిశ దగ్గరికి వచ్చేసరికి చిత్తుగా తాగి తూలుతూ వస్తున్న గంగులు ఎదురయ్యాడు. దగ్గరకు వచ్చేసరికి నాటుసారా వాసన గుప్పున కొట్టింది.

ఒరేయ్ రాజయ్యా! బాకీ తీర్చమంటే బాగుపడతామంటావురా? అసలు ఈ లోకంలో బాగుపడిన వాళ్ళెవర్రా! అంతా సెడిపోయిన వాళ్ళేరా సారాతాగడం నేతగావివాళ్లందరూ సెడిపోయిన వాళ్లేరా! మునిలిపీనుగా! నన్ను బాగుపడమంటావా అసలు బాగుపడితే నీకేంటిరా లాభం?

"తూలిపడిపోబోతున్న గంగులును చుక్కమ్మ పట్టుకుంది. మావా తాగటానికి డబ్బులెలా వచ్చాయి"అంది.

"సంపాయించేనే సుక్కా?"

"నీమొహానికి అదొక్కటే తక్కువ. ఎక్కడ సంపాదించావురా?"

"అదంతా నీ కనవసరం సువ్వెవత్తవే నన్ను అగటానికి" చుక్కమ్మను విదిల్చేశాడు.

"పదలే పద! గుడిసె దగ్గరుంటక ఎక్కడికి బయల్దేరావు? వాణ్ని లాక్కుపోసాగింది. నన్నొదులే సుక్కా. నేరాను అంటూ చెయ్యి విదిల్చుకోడానికి ప్రయత్నించాడు. కానీ చుక్కమ్మ వాణ్ని విడిచిపెట్టలేదు. గుడిసె దగ్గరకు రాగానే చుక్కమ్మ కంగారుపడసాగింది, అక్కడ తన తండ్రి శవంలేదు.

"మావా! అయ్య శవంఏది? అంది కంగారుగా అటు యిటు వెతుకుతూ

"ఇంకెక్కడి శవమే! దానికి పేణంవొచ్చి పారిపోయింది. పైకంగా నవ్వసాగాడు. చుక్కమ్మ దుఃఖంతో వణికిపోసాగింది, "చెప్పుముందు అయ్య శవం ఏది? అంది సుక్కా, సచ్చినశవం కోసం ఎందుకే అలా అయిపోతావు? నీ అయ్య బతికుండగా ఒరే అల్లుడూ! ఈ పావలా తీసికెళ్ళి అరగలాసు కాపుసారా తాగిరారా అన్న పాపాన పోలేదు. సచ్చి పదిరూపాయలిచ్చాడు. ఇచిత్రం సచ్చినది రూపాయలిచ్చి బ్రతికుండగా చేయలేని మంచిపని చేశాడు. ఆడికి సొరగంలో సీటు దొరుకుతుంది. మావా! నీ పది రూపాయల్తో నీకు నరకం నాకు సొరగం దొరికినయ్.

చుక్కమ్మ వాణ్ని అయోమయంగా చూసింది. "గంగులుమావా! ఏందిర నీవాగుడు అయ్య శవాన్ని ఏంచేశావుచెప్పు. అంది కన్నీరు ఆపుకోటానికి ప్రయత్నిస్తూ.

"నీఅయ్య శవాని పదిరూపాయలకి అమ్మేశానే సుక్కా! తాగటానికి డబ్బులు యియ్యనన్నావుగందే! సారాలేందే నేను బతకలేను. నీ అయ్య శవం చూస్తూ నీవు బతకలేవు. అందుకే యిద్దరి కోసం దాన్ని అమ్మేశాను.

చుక్కమ్మ చకితురాలై పోయింది.

"ఏందే ఎర్రిమొగమాఅలా సూత్తావు? ఆశవం వుంటే యింకా నాలుగు రూపాయలు కర్చుగదటే! కాటికాపలావాడికి రెండురూపాయలు పన్ను కట్టందే పూడ్చకోడు. మోసేవోళ్లపూరికినే రారు ఈ మాయదారి పెపంచంలో సచ్చినోళ్ని పూడ్చటానికూడా పన్ను కట్టాలి.

చుక్కమ్మ దుఃఖంతో కోపంతో విస్మయంతో మాటాడలేకపోయింది.

*

బజారులో నాలుగురోడ్ల కూడలిలో!—

"అమ్మా నన్నొంటరి నేసిపోయావా! నీకింత ఏగరలో సావు వుందని నేనెరక్కపోయాను. నిన్నింత బుగ్గి నేయటానిక్కూడా నేతిలో పైసా లేకపోయిందిరో! అయ్యలూ! బాబులూ కనికరించండి మా అయ్య అర్ధంతరంగా సచ్చాడు! నేతులు కట్టంమీద బతికేవోళ్ళం. నేతనైన దర్మం చేయండి అయ్యను బుగ్గిచెయ్యాల అంటూ మోకాళ్ళమీద కూచుని కంటికి మంటికి ఏకధారగా ఏడుస్తున్న నర్సిగాడ్ని రోడ్డుమీద పరచిన గుడ్డ మీదున్న రూపాయనోట్లను చిల్లరను మెడనుండి కాళ్ళవరకు పూర్తిగా కప్పబడిన తన తండ్రి శవాన్ని చూసి చుక్కమ్మ విలువునా నీరయిపోయింది. ★